శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నేడు నెల్లూరుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక



**నెల్లూరు రూరల్, జూలై 3, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జూలై 4 గురువారం ఉదయం 11.15 నిమిషాలకు నెల్లూరు విచ్చేయనున్నారు. ఇటీవల ఎన్నికల్లో ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్ట్ అయి నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెలి రామచంద్ర రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలవనున్నారు. తాడేపల్లి నుండి ఉదయం 10 గంటలకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11 గంటల 15 నిమిషాలకు కనపర్తిపాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ మాచర్ల శాసన సభ్యులు పిన్నెల రామకృష్ణారెడ్డిని కలవనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.00కి తిరిగి కనపర్తిపాడు హైస్కూల్‌లోని హెలిప్యాడ్ వద్దకు చేరుకొని తాడేపల్లికు బయలుదేరనున్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మిక తనిఖీలు



**కలిగిరి, జూలై 3, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ బుధవారం కలిగిరిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే కలిగిరిలోని మండల కార్యాలయాలను సందర్శించి అధికారులను ఒకింత ఆశ్చర్యానికిగురిచేశారు. ఈ సందర్భంగా మొదట తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీలు చేసిన ఎమ్మెల్యే అక్కడ అస్త్యవ్యస్తంగా పడిఉన్న కొన్ని రికార్డులను పరిశీ లించారు. రికార్డు భద్రత సరిగాలేదని అ ధికారులు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని పనితీరు మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, స్థానిక శాసన సభ్యులుపోటోలు ఉండేవిధంగా చూడాలన్నారు. అనంతరం ఎంఇఒ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాను కూడా సందర్శించారు. అక్కడకూడా పర్నీచర్ సరిగా లేదన్నారు. కొందరు అధికారులు ఒంటెద్దు పోకడలతో పోతున్నారని పద్దతి మార్చుకోవాలన్నారు. అదేవిదంగా సచివాలయాలను తనిఖీలు నిర్వహించారు. అధికారులు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనన్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత పాలనను మరచి పోవాలని కొత్త పాలకు అధికారులు నాంది పలకాన్నారు. వివిధ పనులపై వచ్చిన ప్రతి ఒక్కరికీ వచ్చిన వెంటనే పనులు చేసి పెట్టాలన్నారు. ఎవరైనా అధికారుల వల్ల ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి వస్తే సహించబోనన్నారు. కాగా ఎలాంటి సమాచారం లేకుండా ఎమ్మెల్యే కాలాలయాల్లో ఆకస్మిక తనిఖీలకు రావడంతో అదికారుల్లో ఒక్కసారి అలజడి మొదలైంది. మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనులు పరిశీలన



**నెల్లూరు అర్బన్, జులై3, ప్రభాతవార్త** జిల్లాలో వ్యవసాయ సీజన్‌కు ముందు జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనులు పరిశీలిస్తామని జలశక్తి అభియాన్‌జాయింట్ సెక్రటరీ సచిద్ర కుమార్ పట్నాయక్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో వ్యవసాయ అనుబంధశాఖల అధికారులతో జాయింట్ సెక్రటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం కింద చేపట్టిన వాటర్ షెడ్స్, చెరువులు, కుంటలు, అభివృద్ధి పనులను పరిశీలిస్తామన్నారు. జిల్లాలో జలశక్తి అభియాన్ కింద తరువాత భూగర్భ జలాలు పెరిగాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలిస్తా మ న్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పెంచడానికి అవసరమైన సూచనలు చేస్తామన్నారు. 4వ తేదీ ఉదయం 9:15గంటలకు కలిగిరి మండలం సిద్దన కొండూరు, నాగసముద్రం, కలిగిరి ప్రాంతాల్లో పర్యటిస్తామన్నారు. మధ్యాహ్నం 12:30గంటలకు వింజమూరు మండలంలోని వింజమూరు, చాకలికొండ, ప్రాంతాల్లో సాయంత్రం 3గంటలకు వరికుంటపాడు మండలంలోని తూర్పు చెన్నంపల్లి, రామాపురం గ్రామాల్లో పర్యటించి పనులుల పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా భూగర్భ జలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభన్‌బాబు, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవరం వద్ద నుంచి టోల్‌ప్లాజా మధ్యలో యుటర్న్ ఏర్పాటు చేయాలి



**కావలి, జులై 3 ప్రభాతవార్త** గౌరవరం వద్ద నుంచి టోల్‌ప్లాజా మధ్య ఎక్కడైనా యుటర్న్ ఏర్పాటు చేయాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులను కోరారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా వున్న సమయంలో గౌరవరంకు సంబంధించిన రైతులు వచ్చారన్నారు. హైవేకు పడమర వైపు వున్న పొలాల నుంచి బర్రెలకు గడ్డి తేవాలన్నా, పొలాల నుంచి పంట తీసుకురావాలన్నా ఇబ్బందిగా వుండేదని చెప్పారన్నారు. టోల్‌ప్లాజా దగ్గరకు వెళ్లి చుట్టు తిరిగి రావాల్సి వస్తుందని చెప్పారన్నారు. ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు ఆర్చ్ ఎదురుగా నిబంధనలకు అనుగుణంగా అక్కడ ఎంట్రీ పాయింట్ ఇవ్వడం కుదరకపోతే గౌరవరం అండర్ పాస్ వద్ద బెల్‌మౌత్ ఏర్పాటు చేసి స్కూలు బస్సులు అండర్ పాస్ ద్వారా రాకపోకలు సాగించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన విషయం కాబట్టి పరిస్థితి అర్థం చేసుకొని అధికారులు స్పందించి పరిష్కార మార్గం చూపాలని ఆయన కోరారు.

## మంత్రి ఆనంని మర్యాదపూర్వకంగా కలిసిన హరినారాయణ



**నెల్లూరు, జూలై 3, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, బుధవారం సంతపేటలో ఉన్న మంత్రి నివాసంలో కలెక్టర్ హరి నారాయణన్ మర్యాదపూర్వకంగా కలిశాడు. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా 15 నెలల పాటు పనిచేసి బదిలీ అయిన తరుణంలో హరినారా యణన్ విధి నిర్వహణలో తనకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించినందుకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి కలెక్టర్ హరి నారాయణ ప్రత్యేకంగా ఆమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా రచించిన ఐ ప్రామిస్ట్ లార్డ్ అనే పుస్తకాన్ని అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆనం రామనారాయణ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం స్థానిక వేదయపాలెం నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. మృతుడు గోధుమ రంగు చొక్కా, బూడిద రంగ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసు తెలిపారు. ప్రమాదం గురించి తెలుసుకున్న జిఆర్పి ఎస్ఐ మాలకొండయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## మాజి సిఎం జగన్ ని కలిసి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి జులై 3 ప్రభాతవార్త** మాజీ సిఎం జగన్మో హన్‌రెడ్డిని కోవూరు నియోజకర్గం మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆయన తనయుడు నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాజీ సిఎంతో పలు విషయాలు చర్చించారు.

## జిల్లా ఎన్నికల అధికారిగా పనిచేయాలనే కల నెల్లూరులో నెరవేరింది

### ప్రజలకు ఒక్కశాతం మంచి జరిగినా మన ఉద్యోగధర్మం నెరవేర్చినట్లే
### ప్రజలకోసం పనిచేసే అవకాశం ఒక్క ప్రభుత్వ ఉద్యోగికే దక్కుతుంది
### తనకు సహకరించిన అధికారులందరికీ ధన్యవాదాలు
### వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరుఅర్బన్, జులై3, ప్రభాతవార్త** తన సర్వీసులో ఒక్కసారైనా జిల్లా ఎన్నిక అధికారిగా పనిచేసి సమర్థవంతంగా, ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలనే కల నెల్లూరు జిల్లాలోనే నెరవేరిందని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బదిలీ అయిన కలెక్టర్ హరినారాయణన్‌కు జిల్లా అధికారులు సాదరంగా వీడ్కోలుపలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా 2023ఏప్రిల్‌లో విధుల్లో చేరగా, 15నెలల కాలం జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తి నిచ్చిందన్నారు. తాను 2011లో ఐఏఎస్‌గా ఎంపిక కాగా, ట్రైనీ కలెక్టర్, సబ్‌కలెక్టర్, ఐటిడిఎ పివో, గ్రేటర్ విశాఖ కమిషనర్, చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా వివిధ హోదాల్లో పనిచేశానని, అయితే తనకు జిల్లా ఎన్నికల అధికారిగా పనిచేయాలనే కోరిక మాత్రం నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేయడంతో నెరవేరిందన్నారు. 2024సార్వత్రిక ఎన్నికలను జిల్లా యంత్రాంగం సహకారంతో పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజల జీవితంలో ఒక్కశాతం మార్పు తీసుకునివచ్చినా ప్రభుత్వ ఉద్యోగిగా మనకు గర్వకారణమన్నా రు. ప్రజలతో ఎక్కువగా సత్సంబంధాలు ఉంటాయనే ఉద్దేశంతో తాను క్యాంపు ఆఫీసులో కాకుండా కార్యాలయంలోనే విధులు నిర్వహించానని, దీంతో ప్రజలకు దగ్గరగా ఉండే అవకాశం కలుగుతుందన్నారు. మనవల్ల ఒకరికి మంచి జరిగితే అది మనసుకు చాలా సంతృప్తిగా ఉంటుందన్నారు. వృత్తిపరంగా ఎవరైనా తన వల్ల ఇబ్బందిపడితే అన్యదా భావించవద్దన్నారు. జిల్లా అభివృద్ధిలో తనకు జిల్లా యంత్రాంగం మొత్తం సహకిరించిందని, ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యంత్రాంగం పనితీరు గురించి ఎంతచెప్పినా తక్కువేనన్నారు. ప్రతి ఒక్కరూతనకు ఎంతో సహకరించారన్నారు. ప్రధానంగా ఎన్నిక సమయంలో అధికారులందరూ ఎంతో శ్రమించి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసేందుకు భాగస్వామ్యులయ్యారన్నారు. క్రమశిక్షణ, సహకారం, ప్రణాళికాబద్ధంగా పనిచేయడం, ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం వంటి గొప్ప లక్షణాలు గల కమిట్మెంట్ గల అధికారి హరినారాయణన్ అని అన్నారు.



**హరినారాయణ సార్ కష్టపడి పనిచేసే వ్యక్తి....జేసి**

సేదు మాధవన్ జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్ మాట్లాడుతూ హరినారాయణన్ సార్ వద్ద తాను కేవలం పనిచేసింది మూడునెలలు మాత్రమే అయినా ఒక సంవత్సరం పనిచేసిన అను భవం పొందానని, ఆయన దగ్గర ఎంతో నేర్చుకున్నా నన్నారు. కష్టపడి పనిచేసే తత్వం, ప్రోత్సాహం, సమష్టిగా నడిపించడం మాలాంటి యువ అధికారులకు రోల్‌మోడల్‌గా నిలిచారని కొనియాడారు.

**వివేకానందుని స్ఫూర్తితో పనిచేశారు...** కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరికందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు, ఆచరణలు హరినారాయణ సార్‌లో చూశామని, పనిని దైవంగా భావించి పనిచేసే నిబద్ధత గల అధికారి హరినారాయన్ సార్ అని అమె అన్నా రు. ట్రైనీ కలెక్టర్‌గా, సబ్‌కలెక్టర్‌గా సార్ వద్దప నిచేయడం చాలాసంతోషంగా ఉందన్నారు. అ నంతరం ప్రతి ఒక్కరి వద్దకు వచ్చి హరినారాయణన్ కరచాలనం చేసి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులతో గ్రూప్‌ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో లవన్న, డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, డిప్యూటీ కలెక్టర్లపద్మావతి, ఏపిఎంఐపి పీడీ శ్రీనివాసులు, డిపివో సుస్మిత, డిటిసి చందర్, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ఐసిడిఎస్ పిడి హేనాసుజన్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

### అన్నం పెడుతున్న సంస్థకే కన్నం పెట్టే ప్రయత్నం
### రూ. 77.50 లక్షల స్వాధీనం



**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** అన్నం పెడుతున్న సంస్థకే కన్నం పెట్టాలని ప్రయత్నించిన ఓ ప్రబుద్ధుడు తన స్నేహితులతో కలిసి దొంగతనం నాటకానికి తెరతీశాడు. పోలీసులు సరైన దిశలో దర్యాప్తు జరిపి కూపి లాగడంతో సంస్థ ఉద్యోగి నిర్వాకం బయటపడింది. సోమవారం కావలి మీఫోన్లో జాతీయ రహదారిపై బస్సులో జరిగిన దొంగతనం కేసులో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య బుధవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె వెల్లడించిన సమాచారం మేరకు చెన్నైలోని ఒక కన్స్ట్రక్షన్ చింతకుంట చెన్నకేశవరెడ్డి స్టోర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. తమ కంపెనీకి సంబంధించిన రూ. 80 లక్షల నగదును ఈనెల 1వ తేదీ తమ సంస్థకు చెందిన మరో ఉద్యోగి చిత్తూరు జిల్లా పెద్దపంజంగి మండలానికి చెందిన లచ్చన్న గారి హరినాథ్ రెడ్డితో కలసి తీసుకొని, ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో చెన్నైకు బయలుదేరారు. బస్సు కావలి మండలం, రుద్రకోట సమీపంలో గల ఒక దాబా వద్ద బస్సు అపగా, చెన్నకేశవరెడ్డి మూత్రం పోసుకునేందుకు బస్సు దిగారు. తిరిగి అతను బస్సు ఎక్కువగా తనను ఎవరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బస్సులోనికి వచ్చి మత్తు ఇచ్చి డబ్బులు ఉన్న బ్యాగులు ఎత్తుకుపోయినట్లు తెలిపారు. వెంటనే చెన్నకేశవరెడ్డి ఈ సంఘటనపై కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. డబ్బుతో పాటు ప్రయాణిస్తున్న హరినాథ రెడ్డి ముందుగానే డబ్బు కొట్టేయాలని పక్క ప్లాన్‌తో విషయాన్ని తన స్నేహితులైన అన్నమయ్య జిల్లా గడ్డంపల్లి గ్రామానికి చెందిన లచ్చన్న గారి వినోద్ కుమార్, లచ్చన్న గారి రమేష్‌లకు సమాచారం ఇచ్చాడు. వీరిద్దరూ సాధారణ ప్రయాణికుల లాగనే బస్సులో కూర్చొని బస్సులో రాగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖాదర్ భాషా ట్రావెల్ బస్సు వెనకనే కారులో ఫాలో అయ్యారు. కావలి వద్ద బస్సు ఆగిన తర్వాత నగదు బ్యాగులను తీసుకొని నిందితులిద్దరూ వెనుక వస్తున్న కెఏ 53 ఏబి బి 1694 నెంబర్ కారులో వెళ్ళిపోగా హరినాథ్ రెడ్డి తనకు మత్తు ముందును ఇచ్చి బలవంతంగా సొమ్మును ఎవరో తీసుకెళ్లిన్నట్లుగా నాటక మాడాడు. దర్యాప్తు అధికారులు వివిధ కోణాలలో బస్సును వెంబడిస్తున్న వారు డిటెయిల్స్ కనుక్కొని విచారణ చేయగా పైన పేర్కొన్న నలుగురు ముద్దాయిలు ఒక పథకం ప్రకారం ఈ నేరం చేసినట్లుగా వెల్లడైంది. రాబడిన సమాచారంతో జిల్లా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ సూచనల మేరకు, కావలి రూరల్ డిఎస్పిల సలహాల మేరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ కె. శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 77.50 లక్షల నగదు, 5 మొబైల్లు, ఒక కారుని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన కావలి డిఎస్పి ఎం.వెంకట రమణ, సిసిఎస్ డిఎస్పి పి. రామకృష్ణాచారి, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, కావలి ఒకటో పట్టణ సిఐ ఎం. రాజేష్, దత్తలూరు ఎస్ఐ ఉమాశంకర్, హెడ్ కానిస్టేబుళ్ల ఎం. శ్రీనివాసులు, బి. సుబ్రమణ్యం, కానిస్టేబుళ్ల ఎస్. వెంకటేశ్వర్లు తదితరులను జిల్లా ఎస్పి అభినందించి, రివార్డులు అందజేశారు.

## ఆస్పత్రిలో సేవలు ఎలా ఉన్నాయి..

### రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కోవూరు ఎమ్మెల్యే బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రోగుల దగ్గరకు వెళ్లి ఆస్పత్రిలో సేవలు ఎలా ఉన్నాయి.. మీకు సకాలంలో సేవలు అందిస్తున్నారా.. వేళకు విధులకు వస్తున్నారా అనే విషయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్‌కు వెళ్లి ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజుతో ప్రతి రోజూ ఎన్ని టెస్టులు చేస్తున్నారు.. దానికి సంబంధించిన పరికరాలు అన్ని ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రాలకు పేద ప్రజలే వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు , ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతిరోజూ ఎంతమంది వైద్య సేవల కోసం వస్తున్నారు.. కాన్పులు జరుగుతున్నాయా.. ఆపరేషన్స్ చేస్తున్నారా అనే విషయాలపై కూడా దృష్టి పెట్టారు. తాను తరచుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీస్తానని, ముఖ్యంగా ప్రతి ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడమే కాకుండా ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించేలా ఆస్పత్రి వైద్యులు దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మాసిస్ట్ గదిని కూడా పరిశీలించార. గర్భవతులకు, బాలింతలకు బలవర్ధకమైన పౌష్టికాహారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీరాజ్ , ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, గౌతమ్, లీలాప్రకాష్, వివిధ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, పరమేశ్వరలింగంతో పాటు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్ మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు కె. సునీల్‌రెడ్డి, వై. నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నేతలు కొల్లా సుధాకర్‌రెడ్డి, జి. వెంకయ్య, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ పెంచలయ్య, రమేష్ యాదవ్, మసూద్, సాధిక్, బాలరవి, సుధాకర్, జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, బీజేపీ నేత రాఘవేంద్రరావు, సుబ్బారావు, తదితరులు ఉన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## విమర్శలు మాని ఇచ్చిన హామీలు నెరవేర్చండి



**నెల్లూరు రూరల్, జూలై 3, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ప్రజలకు పెంచిన పెన్షన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అయితే పెన్షన్లు ఇచ్చే కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. నిష్పక్షపాతంగా టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్‌తో పాటు అన్ని హామీలు అన్ని పథకాలు అమలు చేసి చూపాలని వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నెల్లూరు మాగుంటలే ఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నేతలు చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం పేద ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని ఆయన అన్నారు. ఒక్కసారిగా పదుల సంఖ్యలో పార్టీ నాయకులు పేద ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్ పేరుతో డబ్బులు ఇచ్చేది ఫోటోలు తీసుకోవడం ప్రజలకు ఇబ్బంది పడేలా ఉందని ఆయన అన్నారు. ప్రతి నెల లబ్ధిదారులకు ఒకటవ తేది గౌరవంగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ఎలాంటి ఆర్భాటం లేకుండా నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి వాలంటరీ మాత్రమే పెన్షన్ అందించి వచ్చేవారని, అలాంటిది ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వారు వాలంటరీ వ్యవస్థను రద్దు చేసి నిన్నటి రోజున ఓ యుద్ధం వాతావరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి నేతలు అధిక సంఖ్యలో లబ్ధిదారులు ఏళ్లకు వెళ్లి ఫోటోలు తీసుకుని హంగామా చేశారన్నారు. గతంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్సర్ పద్ధతిలో ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రజల గౌరవంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా పేదల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని ఆయన తెలిపారు.

## రాపూరులో తాగునీటి బోర్లలో నీటి పరిశీలన



**రాపూరు, జూలై3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని పలు తాగునీటి బోర్లలో వున్న నీటిని బిట్ 1 ఆరోగ్య కాంతమ్మ ఆ నీరుతాగేందుకు పనికి వస్తాయా, రావా అని బుదవారం పరిక్షలు నిర్వహించారు. అలాగే పలు పాఠశాలలో వున్నతాగునీటి బోర్లలోని నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ జిల్లాలో అతిసార కేసులు నమొదుఅవుతున్న దృశ్యా మండలంలో తాగునీటి బోర్లలో నిటీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అతిసార వ్యాధి నివారణకుప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆమె కోరారు. అతిసార వున్నట్లు అనుమానంగా వుంటే ఆరోగ్యసిబ్బంది దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈమె వెంట పలువురు ఆషాలు వున్నారు.

## పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో




**దుత్తలూరు, జులై3, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి చదువుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం నేడు బడికి పోతా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎంఈఓ వెంగయ్య పేర్కొన్నారు. దుత్తలూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు దుత్తలూరు సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ జడ్పిటిసి చీదర్ల మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగాల నాగిరెడ్డి, కొత్తపేట ఎంపీటీసీ దయానందం ఈ ర్యాలీ పాఠశాల నుండి ప్రారంభమై నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని, పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తిని ఇస్తుంటారు కానీ చదువుని ఇవ్వలేకపోతున్నారని, అందును బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నేను బడికి పోతా అనేటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ 6 నుండి 14సంవత్సరాల లోపు ప్రతి విద్యార్థి పాఠశాలలో చదువుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంఇఒగా శ్రీధర్



**వింజమూరు, జులై3, ప్రభాతవార్త :** వింజమూరు ఇన్‌చార్జ్ మండల విద్యాశాఖాధికారిగా కె. శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వింజమూరు ఎంఇఒ-1గా బాధ్యతలు నిర్వహిస్తున్న జ్యోతి ఆత్మకూరు మండలానికి బదిలీ పై వెళ్ళారు. నూతన ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన కె. శ్రీధర్‌కు ఎంఇఒ-2 మధుసూధన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది మౌనిక, జలీల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్‌ల స్లాట్ బుకింగ్

**వలేటివారిపాలెం జూలై 3, ప్రభాతవార్త :** దివ్యాంగుల సౌకర్యార్ధం గురువారం నుంచి అంగవైకల్య ధృవీకరణ నిమిత్తం సదరం స్లాట్ బుకింగ్ కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వైద్యశాఖ ఆదేశాలు జారీచేశారు. ఇందుకోసం అవసరం, అర్హత, ఆసక్తి గల శారీరక, మానసిక, దృష్టిలోపంతోపాటు బదిరత్వం గల దివ్యాంగులు మీ సేవా, గ్రామ, వార్డు సచివాలయాలలో సంప్రదించాల్సి ఉంది.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడం పలు ప్రాంతాల్లో అపారిశుధ్యం కారణంగా అంటురోగాలు ప్రబలుతున్న కారణంగా కోవూరు పంచాయతీ పాలకవర్గం పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో కేవలం ఉదయం పూట మాత్రమే గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టేవారు. ఈ నేపథ్యంలో ఇటీవల పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని రెండు పూటలా పారిశుధ్య పనులు చేపట్టేలా గ్రామ సర్పంచ్ వై. విజయ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ రెండు పూటలా గ్రామంలో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టేలా పంచాయతీ కార్యదర్శి శివకుమార్ కూడా చొరవ తీసుకున్నారు. ఇందుకు పాలకవర్గంలోని సీనియర్ వార్డు సభ్యులు అశోక్‌కుమార్, మల్లారెడ్డిలు కూడా చొరవ తీసుకుని గ్రామంలో ఎక్కడా కూడా అపారిశుధ్య వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నారు. బుధవారం జరుగుతున్న పారిశుధ్య పనులను ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పరిశీలించి పలు సూచనలు చేశారు.

# ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలి !

**కావలి, జులై 3 ప్రభాతవార్త :** ఫిట్‌నెస్ లేని బస్సులను ఏర్పాటు చేసి స్కూలు విద్యార్థులు ప్రాణాలతో చెలగాటమాడిన ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ ఫిట్‌నెస్ లేని బస్సులతో ట్రాన్స్‌పోర్టు చేస్తూ అభంశుభం తెలియని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం దుర్మార్గమైన చర్య అన్నారు. నిన్నటి రోజున కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద జరిగిన బస్సు ప్రమాదం తలుచుకుంటేనే ఎంతో భయమేస్తుందన్నారు. ఈ బస్సులో 27 మంది చిన్నారి విద్యార్థులకు గాయాలయ్యాయన్నారు. ఒక క్లీనర్ చనిపోయాడన్నారు. ఈ ప్రమాదంలో చిన్నారి విద్యార్థులకు జరగరాని ప్రమాదం జరిగి వుంటే ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత క్షోభకు గురయ్యేవారో ఆలోచించాలన్నారు. కనీసం స్కూలు యాజమాన్యం నిన్నటి నుంచి ఈ రోజు వరకు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఆర్‌టివో అధికారులు చూసి ఇంత వరకు కూడా స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రమాదానికి కారణమైన స్కూలు బస్సు ఫిట్‌నెస్ గురించి కానీ యాజమాన్యం మీద చర్యలు కానీ ఇంతవరకు రవాణా శాఖ అధికారులు చేపట్టకపోవడం వల్ల పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. స్కూలు యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తుందని అందువల్ల చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి బస్సు ప్రమాదంపై ఆందోళన వ్యక్తం చేశారన్నారు. స్వయంగా గాయాలపాలైన విద్యార్థుల్ని వైద్యశాలలో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లేఅవుట్లు వేసి వుంటే వాటిపై చర్యలు తీసుకుంటే తాను స్వాగతిస్తానని చెప్పడం మంచిదేనన్నారు. అయితే ఆయన వద్ద నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాలని దానికి ప్రతాప్‌రెడ్డి సహకరించాలని కోరారు. ప్రతాప్‌రెడ్డి ఇంటి ముందు వున్న ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలన్నారు. దాదాపు 15 కోట్ల రూపాయలు విలువ చేసే ఈ స్థలంలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు దళిత నాయకులు సిద్దంగా వున్నారన్నారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయకపోయినా దానిని ప్రభుత్వం తీసుకోవాలో కూడా తెలుసునన్నారు. అక్రమ లేఅవుట్లపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఇలాంటి అక్రమాలను ప్రస్తుత కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రోత్సహించరన్నారు. అలాగే అమృత పథకం పైలాన్ ధ్వంసం కేసుపై టు టౌన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మూసివేసిన ఈ ఫైల్‌ను తెరిపించి కారకుల్ని శిక్షించే దాకా వదిలేది లేదన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంచిపాక కమల, ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, సవీంద్ర యాదవ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళి, వాయిగండ్ల సుధీర్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## మండల కార్యాలయంలో సీఎం, ఉప ముఖ్యమంత్రి ఫొటోలు



**ఉలవపాడు, జులై 3, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, వెలుగు కార్యాలయం, సామాజిక వైద్యశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫొటోలను బుధవారం ఏర్పాటు చేశారు. మండల జనసేన అధ్యక్షుడు వక్కలగడ్డ అయ్యప్ప, టీడీపీ ఆర్యవైశ్య నాయకుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో బాపనపల్లి పవన్, చిలక వరప్రసాద్, గుప్తా, శ్రీ ఆడియో ఆంజనేయులు, ఆర్‌ఎంపీ కరీ, లస్కర్ నాగేశ్వరరావు, మా భాష, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## బిఎంఆర్ యువసేన ఆద్వర్యంలో దుప్పట్లు పంపిణి



**బిట్రగుంట, జులై3, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్‌రావు జన్మదినం సందర్బంగ బిఎంఆర్ యువసేన ఆద్వర్యంలో బుధవారం బోగోలు మండలం కొండబిట్రగుంట గిరిజన కాలనీలో దుప్పట్లు, పళ్ళు, రొట్టెలు పంపిణీచేశారు. ఈసందర్బంగ యువసేన అద్యక్షుడు నమీవుల్లా మాట్లాడుతు మస్తాన్‌రావు బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి లక్షలమంది జీవితాలలో కంటి వెలుగు ప్రసాదించారన్నారు. అంతేకాకుండ సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు విస్తృత పరచి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆక్షాంక్షించాడు. ఈకార్యక్రమంలో నమీవుల్లా మిత్రబృందం ఎస్‌కె ఖలీల్‌భాష, శ్రీధర్‌రావు, షాకీర్, సుజిత్, మతహార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**దుత్తలూరు, జులై3, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోటు పుస్తకాల దాత మెడసాని చెన్నకేశవులు(మంచిర్యాల), పెన్నులు, పెన్సిళ్లు ఇతర సామాగ్రి దాత జోష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మాదాల శ్రీనివాసులు, ఎంపీటీసీ తాళ్లూరు దయానందం, కొత్తపేట ఐటీడీపీ కోఆర్డినేటర్ వెంగళరావు, తెలుగు దేశం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి



**జలదంకి, జులై3, ప్రభాతవార్త :** లోక్‌సభలో రాష్ట్రపతికి ధన్యావాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్బంగ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ హిందువులపైచేసిన వ్యాఖ్యలు క్షమించరానివని ఆయన వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని బిజెపి సీనియర్‌నేత మారెళ్ళ బ్రహ్మారెడ్డ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన రాహుల్ వ్యాఖ్యలపై ఒక ప్రకటన విడుదల చేశాడు. కాంగ్రేస్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి యమర్జెన్సీని విధించి దేశంలోప్రతిపక్ష నేతల్ని అరెస్ట్ చేయించి జైల్లలో పెట్టించిదని దుయ్యబట్టారు. కొన్ని వందల ఏళ్ళగ హిందూ సమాజంపై దాడులు జరుగుతున్నాయని కాని ఆసమాజం ఎక్కడా ప్రతి చర్యలకు దిగలేదని తెలిపాడు. దేశంలో సిక్కులను ఊచకోత కోసిన ఘన చరిత్ర కాంగ్రేస్‌దని హింసను ప్రేరేపించేవారు ఏమతంలో లేక కులంలో వున్నా శిక్షించాలన్నారు. రాహుల్ గాంధీ హిందూ మతంమీద బురద జల్లడంమాని భారతదేశ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# పాస్టర్స్ గౌరవవేతనాన్ని కొనసాగించాలి

**నెల్లూరు టౌన్, జులై 3, ప్రభాతవార్త :** పాస్టర్స్ గౌరవ వేతనాన్ని ఎప్పటిలాగా కొనసాగించాలని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం హనోక్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పాస్టర్స్ దేశం, రాష్ట్రం బాగుండాలని ప్రార్థించే వారని అలాంటి వారి కోసం ఉన్న ఏకైక పథకం గౌరవ వేతనమేనని అన్నారు. గత ప్రభుత్వం గౌరవ వేతనం ఇచ్చేదని తెలియజేశారు. నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సేవకుల సంక్షేమం కోసం గౌరవ వేతన పథకాన్ని కొనసాగించాలని కోరారు. అనంతరం భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కేఎస్ రాజు, సదాశివరావు, ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాషువా, కోశాధికారి కిషోర్ కుమార్, సహాయ కార్యదర్శులు శ్యామ్ ప్రసాద్, సుధీర్‌బాబు, కార్యవర్గ సభ్యులు ఎనోష్, గిద్యోని తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలలో వ్యర్ధపదార్దాలు లేకుండాచేసి డెంగ్యూను అరికట్టండి

**జలదంకి, జులై3, ప్రభాతవార్త :** మన ఇంటి పరిసరాలలో చెత్త నిల్వలు, వ్యర్ధ పదార్దాలలో నీరు లేకుండా చేస్తే డెంగ్యూ రాకుండ చూసుకోవచ్చని జలదంకి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్ తెలియజేశాడు. మండల పరిదిలోని సోమవరప్పాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం డెంగ్యూ, డయోరియాపై అవగాహనాకార్యక్రమం నిర్వహించారు, ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు అధ్యక్షతన జరిగినఅవగాహనలో హరిప్రసాద్ మాట్లాడుతు జాతీయ డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగ దీనిపై విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని అన్నారుప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడేను అందరు పాటించడం ద్వారా దీనిని అరికట్టవచ్చని వివరించారు.. అంతే కాకుండ స్టాప్ డయోరియలో భాగంగఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న కుటుంబాలవారు సురక్షితనీరు, మంచి ఆహారం తీసుకోవడంద్వారా చిన్నారులు నీళ్ళ విరోచనాల బారీనపడకుండ నివారించవచ్చని తెలిపాడు అనంతరం గ్రామంలో ర్యాలి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్తులు, ఆశావర్కర్లు,, కార్యదర్శి ప్రభాకర్, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ సిహెచ్ఒ శివ, ఎఎన్ఎం ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే భర్త్‌డే సందర్బంగా సేవాకార్యక్రమాలు

**వలేటివారిపాలెం జూలై 3, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపుట్టిన రోజు సందర్భంగా గురరువారం పలు సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు తెలిపారు. ఉదయం 9గం॥ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతారు. ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ, కోవూరు రోడ్డులోని మానసికవికలాంగుల పాఠశాల విద్యార్ధులకు పట్టణంలోని అనాధలకు యాచకులుకు భోజనఏర్పాట్లు తదితర సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నట్ల ఆయన వివరించారు.

## ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించాలి

దగదర్తి, జులై 3 ప్రభాతవార్త : ప్రజలు, షాపుల నిర్వాహకులు ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిలిపివేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. దగదర్తి గ్రామంలో బుధవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని ఆపి గుడ్డ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా వుండాలంటే పర్యావణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ డాబా యజమాని నర్సినేని రమేష్‌నాయుడు, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరిని పాఠశాలలో చేర్పించాలి




**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త :** బడిఈడు పిల్లలందరిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. బోగోలు మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ప్లస్ 2 బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నేను బడికి పోతా కార్యక్రమ అవగాహన ర్యాలీని విద్యాశాఖ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడికి దూరంగా వున్న పిల్లలను గుర్తించి వారంతా పాఠశాలకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై వుందని ఆయన గుర్తు చేశారు. పిల్లలను పనులకు పంపవద్దని ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి పిల్లవాడు బడికి వస్తే తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారం అందజేస్తుందన్నారు. ఈ ర్యాలీలో విద్యాశాఖ అధికారులతో పాటు ప్లస్ 2 బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్, టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిడిపివోచే అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట-2 అంగన్వాడీ కేంద్రాన్ని కావలి ఐసిడిఎస్ సిడిపివో సౌజన్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల హాజరు, స్టాక్ వివరాలు, ఎత్తు, బరువులు పరిశీలించి గర్భవతులు, బాలింతల ఇళ్లను సందర్శించి తగు సూచనలు తెలియజేశారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోటేశ్వరి, అంగన్వాడీ కార్యకర్త నిర్మల, తదితరులు వున్నారు.

## నేటి దేశవ్యాప్త విద్య సంస్థల బంద్‌కు పీఎస్‌యు మద్దతు



**నెల్లూరు టౌన్, జులై 3, ప్రభాతవార్త :** కేంద్రంలో నీట్ పరీక్ష ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన దేశ వ్యాప్త విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ గురువారం జరిగేవిద్యాసంస్థల బంద్‌కు ప్రగతి శీల విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం నెల్లూరు నగరంలోని కొండయ్యపాలెం గేట్ సమీపంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయాంలో ఇప్పటికే 65 సార్లు పేపర్లు లీకులు అయ్యాయన్నారు. ఇది లీకుల ప్రభుత్వమని ఆరోపించారు. నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలకు కారణంగా దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందన్నారు. నీట్‌లో అవకతవకలు జరిగాయని స్పష్టంగా అర్థమవుతున్న పార్లమెంట్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి దీనిపై చర్చించకపోవడం విచారకరం అని అన్నారు. ఒక వైపు దేశ వ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తుకు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులు వాపోతున్నారని పేపర్ లికులో బాధ్యులపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకపోవడం దారుణం అని అన్నారు. నీట్ పేపర్ లీక్‌లో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యాసంస్థలు మూత పడేందుకు కారణమైన జీవో నెంబరు 117 ను రద్దు చేయాలని కోరారు. గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో జులై 4 గురువారం బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలని, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యు నెల్లూరు జిల్లా అధ్యక్షులు చందు, కార్యదర్శి సాయికుమారి, నాయకులు రాకేష్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు తాలూకా క్లాస్-4 ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎన్జీవో సంఘం ఆదేశాల మేరకు కోవూరు తాలూకా ఆల్ ఆంధ్రప్రదేశ్ క్లాస్-4 ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీవో అతిథి భవనంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కె. సందీప్ చక్రవర్తి, కార్య దర్శి డి. విద్యాసాగర్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. నూతన అధ్యక్షుడిగా కట్టా మణి, అసోసియేట్ అధ్యక్షుడిగా సీహెచ్ సునీల్, ఉపాధ్యక్షుడిగా బి.వాణి, కార్యదర్శిగా బి. సునీల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్. మేరీ, సీహెచ్ రేవతి, కోశాధికారిగా కె. ఉమా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైనా కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. కోవూరు తాలూకా ఎన్జీవో అధ్యక్షులు దిలీప్, ఉపాధ్యక్షులు దయాకర్, తదితరులు ఉన్నారు.

## అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు శ్లాఘనీయం



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు శ్లాఘనీయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయ సహకారాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 27 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అదనపు కళాశాల గదులు, కళావేదిక, ప్లస్ టు విశ్వనాధరావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో 27 లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అదనపు గదులు, కళావేదికను బుధవారం ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం వదిలి ఖండాంతరాలలో వున్నా బచ్చు కృష్ణకుమార్ దంపతులు సోదరి స్వర్గీయ అమర బచ్చు, తల్లిదండ్రుల పేరుతో తాను నివసించిన గ్రామంలో కోట్లాది రూపాయలు ట్రస్ట్ పేరుతో విద్య, వైద్య, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, భవనాలు నిర్మించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ రోజులలో తల్లిదండ్రులు తమకు ఆస్తులు ఇవ్వలేదని బాధపడేవారు ఎందరో వుండగా వారి తల్లిదండ్రులు, సోదరి పేరు మీద కోట్లాది రూపాయలు శాశ్వతంగా పేరు ప్రతిష్టలు వుండేలా ఉపయోగపడే కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం హర్షించదగ్గ పరిణామమన్నారు. మారుమూల గ్రామాలలో పుట్టిన వారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన సందర్భాలు వున్నాయన్నారు. వీధి దీపాల కింద విద్యనభ్యసించి ఐఎఎస్, ఐపిఎస్.ఐఆర్ఎస్ ఉన్నత పదవులు సంపాదించారని అదే వారి పిల్లలు పట్టణాలలో వుండి ఉన్నత శిఖరాలకు చేరుకులేకపోతున్నారన్నారు. దాతృత్వం అనేది పుట్టుకతోనే రావాలని అటువంటి మహనీయుల కుటుంబాలు కొద్దోగొప్పో వుంటాయన్నారు. అంతకుముందు ఆయా ప్రాంగణాలలో నెలకొల్పబడిన సరస్వతి విగ్రహాలకు ఆయన పూజ చేసి గదులను ప్రారంభించారు. అనంతరం మొక్కలను కూడా నాటారు. ఉన్నత పాఠశాలలో పలు విభాగాలలో టాపర్స్‌గా నిలిచిన వారికి మెడల్స్, షీల్డ్స్ బహుకరించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని అప్పుడే వారు ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. తాను కూడా అధ్యాపక వృత్తి నుంచి ఈ స్థాయికి ఎదగడం ఎంతో గర్వంగా వుందన్నారు. దాతలను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనందసాగర్, సోమశిల ప్రాజెక్టు మాజీ కమిటీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, విశ్వనాధరావుపేట ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్, గంగాధర్, టిడిపి మండల కన్వీనర్ యం.నాగేశ్వరరావు, కొండబిట్రగుంట ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీరామమాల్యాద్రి, విశ్రాంత పంచాయతీరాజ్ ఇంజనీర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మోటార్‌సైకిల్ ర్యాలీతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం...** కావలి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విజయం సాధించి తొలిసారిగా బోగోలు మండలంలో అధికార పర్యటనకు బుధవారం విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కప్పరాళ్ళతిప్ప నుండి విశ్వనాధరావుపేట వరకు భారీ మోటార్‌సైకిళ్ళ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. గత కొంతకాలంగా టిడిపి శ్రేణులు డీలా పడి వుండటంతో ఎమ్మెల్యే అధికార పర్యటనతో వారిలో జోష్ నింపింది.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాల ఏర్పాటు



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీడీపీ సీనియర్ నాయకులు దారపనేని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చిత్రపటాలను బుధవారం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సన్నిహిత మిత్రులు, విన్నకోట రాధాకృష్ణ, తదితరుల చొరవతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ మైనార్టీ కార్యదర్శి ఫిరోజ్, టీడీపీ గిరిజన నేతలు యాకసిరి లోక్ సాయి, సీహెచ్ వెంకటసాయి, తదితరులు ఉన్నారు.

## ఒసిలకు కూడా 50 ఏళ్ళకే పెన్షన్ ఇవ్వండి




**బుచ్చి జులై 3 ప్రభాతవార్త :** ఒసిలలో కూడా చాలా మంది పేదవారు ఉన్నారని వారికి కూడా 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే 50 సంవత్సరాలకే పెన్షన్ కేటాయించిందని అలాగే ఒసిలలో కూడా పేదవారిని గుర్తించి 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఇడబ్ల్యుసి సర్టిఫికేటు ఆధారంగా విచారించి ఒసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుత రోజులలో 45 సంవత్సరాలు దాటితే షుగర్లు, బిపిలు, రకరకాల రుగ్మతులు వస్తున్నాయని ఒసిలలో ఏపని చేయలని వారు చాలా మంది నానా అవస్థలు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సామాజిక వర్గాలకు సిఎం చంద్రబాబునాయుడు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రకటించడం హర్షనీయం వారితో పాటు ఒసిలలో కూడా పేదవారిని గుర్తించి ఇడబ్ల్యుసి కింద పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

**నేను కిరాణా దుకాణంలో గుమస్తాను :** నాపేరు యాదాల సుబ్బయ్య నాకు 55 సంవత్సరాల వయస్సు నేను కిరాణా దుకాణాంలో పనిచేస్తాను.

నేను వైశ్య కులానికి చెందిన వాడిని. నాకు షుగర్, బిపి వ్యాధులు ఉన్నాయి. కిరాణా దుకాణంలో వస్తున్న జీతం చాలడంలేదు. ప్రభుత్వం స్పందించి ఒసిలకు కూడా 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

**నేను టీ దుకాణంలో పనిచేస్తున్నా :** నాపేరు రవి నాకు 54 సంవత్సరాల వయస్సు నేను ఒసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నేను టీ దుకాణంలో పనిచేస్తున్నాను. చాలి చాలని సంపాదన, దానికి తోడు ఆరోగ్యం అంతంత మాత్రం. ప్రభుత్వం స్పందించి ఒసిలలో మాలాంటి పేదవార్ని గుర్తించి 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను. ప్రభుత్వం స్పందించి ఇలాంటి వారిని గుర్తించి ఒసిలలో కూడా పేదవారిని దుర్తించి వారికి పెన్షన్ మంజూరు చేయాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.

## కౌరగుంట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



**దగదర్తి, జులై 3 ప్రభాతవార్త :** దగదర్తి మండలం కౌరగుంట గ్రామంలోని పిహెచ్‌సిలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల పాల్గొని రోగులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. గర్భవతులను పరీక్షించి వారికి మందులు పంపిణీ చేశారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటూ నెలకు ఒకసారైనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో మందులు అందజేశారు. డాక్టర్ అఖిల ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కామినేనిపాలెం గ్రామంలో డయేరియా కేసులు ఏమి లేవని అందరికి మందులు పంపిణీ చేశామన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఏమన్నా తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కొని తినాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

## నేడు మున్సిఫల్ కౌన్సిల్ సమావేశం

**బుచ్చి జులై 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిల్ సమావేశం ఉదయం 10.30 నిమిషాలకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన జరగనున్నట్లు కమీషర్ రమణబాబు తెలిపారు. ఈకార్యక్రమానికి నగరపాలక పంచాయితీలోని కౌన్సిలర్ల ందరు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ఉలవపాడు, జులై 3, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం భీమవరం మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఉలవపాడు పోలీసులు బుధవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఎంత నిఘా ఉంచిన అక్రమ ఇసుకను మండలంలో తరలించడం ఆగటం లేదని ఉలవపాడు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని, ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలోకి రావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విద్యాశాఖ ఆదేశాల మేరకు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమం ముగించుకుని బయలుదేరిన ఎమ్మెల్యే ఈ ర్యాలీలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పిల్లలు ఉండాల్సింది పనిలో కాదని, బడిలో ఉండాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. చదువుతోనే ప్రతి విద్యార్థి యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొని ఉత్సాహంగా మాట్లాడడంతో విద్యార్థులు కూడా కరతాల ధ్వనులతో ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధారాణి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జనసేన నేత శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆస్పత్రిలో పింఛన్ పంపిణీ



**కోవూరు, జూలై 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన ఎం. సుబ్బారావు ఆరోగ్యం క్షీణించడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు చెర్లోపాలెంలోని పశు సహాయకులు ఈ. నరసింహారెడ్డి ఆయనకు మంజూరైన వృద్ధాప్య పింఛన్ రూ. 7వేలు తీసుకుని ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు. ఇందుకు వారి కుటుంబ సభ్యులు గ్రామ పశు సహాయకులు నరసింహారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఈనెల 5న సహాయ సంక్షేమ అధికారులతో సమీక్ష

**నెల్లూరు టౌన్, జులై 3, ప్రభాతవార్త :** ఈనెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రమైన నెల్లూరులోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వారి కార్యాలయంలో జిల్లాలోని ఎస్సీ, బీసీ సహాయ సంక్షేమ అధికారులతో సమీక్ష జరుగుతుందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే జిల్లాలోని కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు, కోవూరు, ఉదయగిరి, పొదలకూరు ఎస్సీ, బీసీ సహాయ సంక్షేమ అధికారులు అందరూ పూర్తి వివరాలతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. ఆయ సహాయ సంక్షేమ అధికారుల పరిధిలోని వసతి గృహాల వివరాలు వసతి గృహాల్లో ఇప్పటి వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, వసతి గృహాల్లో సౌకర్యాల స్థితిగతులు, సిబ్బంది వివరాలు తదితర శాఖాపరమైన వివరాలతో హాజరు కావాలని కోరారు.

## అక్రమ డీజిల్ అమ్మకాలపై రెవెన్యూ సిబ్బంది దాడి



**ఉలవపాడు, జులై 3, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల కేంద్రం జాతీయ రహదారి(నేషనల్ హైవే 16) పడమర వైపు గల రాజుపాలెం గిరిజన కాలనీలో బుధవారం అక్రమంగా డీజిల్ విక్రయిస్తున్న కట్టా చించురామయ్య ఇంట్లో 2,800 లీటర్ల డీజిల్ జాతీయ రహదారిపై అక్రమ డీజిల్ విక్రయిసునతన్న కోటు సురేంద్ర దగ్గర 130 లీటర్ల డీజిల్, అదే విధంగా రాజుపాలెంలోని కుమ్మఇపాలెంలో అక్రమ డీజిల్ విక్రయిస్తు కలికివాయి కోటేశ్వరరావు దగనగర 210 లీటర్ల డీజిల్‌ను ఉలవపాడు తహశీల్దార్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది దాడులు చేసి పట్టుకున్నారు. అక్రమంగా డీజిల్ విక్రయిస్తున్న వారిపై 6ఏ ఆఫ్ ఈసీ యాక్ట్ 1955 ప్రకారం జిల్లా సంయుకనత కలెక్టర్ సీఎస్ వారి కోర్టులో సమర్పించుటకు డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య, రీసర్వే డీటీ రామ్మూర్తి ద్వారా 6ఏ కేసులు నమోదు చేశారు. పట్టుకున్న అక్రమ డీజిల్‌ను జాయింట్ కలెక్టర్ నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చు వరకు కేవీఆర్ పీలింగ్ స్టేషన్(పెట్రోల్ బంకు) చాగల్లు వారికి అప్పచెప్పడమైంది. చెంచురామయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల కు ఘన సన్మానం



**అనంతసాగరం, జులై3, ప్రభాతవార్త :** మండలంలోని సోమేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్యధర్మకర్తలు ఉప్పల సోమసుందరమూర్తి, ఉప్పల విజయకుమార్‌లను గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. మా జీ సర్పంచ్ టిడిపి నాయకులు ఉప్పల విజయ్‌కుమార్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉప్పల విజయ్‌కుమార్‌ని, సోమసుందరమూర్తిలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారి అభిమానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, ఉప్పల అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, జులై 3 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ముసునూరు వద్ద మంగళవారం ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు వ్యాన్ క్లీనర్గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోగోలు యాదవపాళెంకు చెందిన దేవరాల చినకొండయ్య కుటుంబ సభ్యులను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా వుంటానని వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వన్స్టాప్ సెంటర్(సఖి)లో న్యాయ విజ్ఞాన సదస్సు




**నెల్లూరు టౌన్, జులై 3, ప్రభాతవార్త** జిల్లా కేంద్రమైన నెల్లూరులోని వన్ స్టాప్ సెంటర్(సఖి)లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి వాణి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యాచారాలకు గురయ్యే మహిళలకు వైద్య, న్యాయ, మానసిక పరంగా కౌనిసలింగ్ ఇచ్చి సాధారణ స్థితికి తెచ్చేందుకు ఏర్పాటు చేసినదే వన్స్టాప్ సెంటర్(సఖి) అని అన్నారు. 18 సంవత్సరాలు లోపు ఆడ పిల్లలపై జరుగు అరాచకాలు, కుల, మత పరమైన వివక్షత, లైంగిక వేదింపులు, వివాహితులపై జరిగే వేదింపులు, బాలల యొక్క రక్షణ కొరకు సఖి ఏర్పాటు చేయడమైందన్నారు. గృహహింస చట్టం కింద సంబంధిత బాధితులకు డీవీ యాక్ట్ కౌన్సిలర్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాంటి బాధితులు ఎవరికైనా తమ సమస్యలను జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దృష్టికి తీసుకునిరావచ్చని సూచించారు. బాధితుల కేసులకు అవసరమైన న్యాయవాదిని ఉచితంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన్స్టాప్ ఏవో ఎస్కే షహనాజ్, కమల, ప్రగతి, శారద, లీల, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**నెల్లూరు, జూలై 3, ప్రభాతవార్త – వైద్యం** వర్షాకాలం రావడం వల్ల ప్రజలు పడకుండా నివారణకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు. బుధవారం నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పెంచలయ్య ఆధ్వర్యంలో సబ్ యూనిట్ అధికారులు ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎలాంటి మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు అకస్మాత్తుగా సంభవవిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల విషయంలో కచ్చితంగా చేయాలని అలసత్వం వహించకూడదని అన్నారు. టీవీ నివారణలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సాధించని వారిపై తగు చర్యలు తీసుకుంటామని డిఎల్ఏటిఓ డాక్టర్ షేక్ ఖాదరవల్లి హెచ్చరించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు సంబంధించిన రక్తనామోనాలు సంబంధిత రికార్డుల నిర్వహణలో అలసత్వం కూడదు అన్నారు. ఈ సమావేశంలో ఈ ఉస్సేనమ్మ, డాక్టర్ భాస్కర్, బి. శ్రీనివాస రావు, డాక్టర్ ప్రమోద్, నాగార్జున రావు, సబ్ యూనిట్ అధికారులు ఎల్టిలు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య జాబ్ ఫెయిర్లో 87 మందికి ఉద్యోగవకాశాలు




**కావలి రూరల్, జులై 3 ప్రభాతవార్త** కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్ ఫెయిర్ను నిర్వహించారు. ఈ జాబ్ ఫెయిర్లో విజియం, పేస్, సెట్లర్స్, ఆల్సెట్, ఎల్టిఆర్యుఐఎస్టి, కాల్మెన్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ ఫెయిర్లో వివిధ కళాశాలలకు చెందిన డిగ్రీ, బిటెక్, డిప్లమో, ఐటిఐ పూర్తి చేసిన దాదాపు 263 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 87 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరాం మాట్లాడారు. తమ కళాశాలలో చేరిన విద్యార్థులకు, బయట వారికి ఉద్యోగవకాశాలు కల్పించడం మా బాధ్యతగా భావించి జాబ్ ఫెయిర్ను నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకయ్య, డైరెక్టర్ మధుసూదనరావులు మాట్లాడుతూ గతంలో కూడా ఎన్నో ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు. మున్ముందు కూడా ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాల అకడమిక్ ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం మా వంతు బాధ్యత అని ఇంతమందికి ఉద్యోగాలు కల్పించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఉద్యోగాలు పొందిన వారిని నాక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రవికాంత్, ఫిజికల్ డైరెక్టర్ తిరిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, కంప్యూటర్ అధ్యాపకులు కబీర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎ.మహేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డికి ఘనసత్కారం



**కావలి రూరల్, జులై 3 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్లోని శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు, ఎన్సిసి థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో బుధవారం దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడారు. మహారాష్ట్రలోని నాగపూర్లో రెండు నెలలు కఠోర శిక్షణ పూర్తి చేసుకొని జూన్ నెలలో వాకాడు మండలంలోని విద్యానగర్ ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నాల్గవ వార్షిక శిక్షణా శిబిరంలో 10(ఎ) నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదంగవే చేతుల మీదుగా థర్డ్ ఆఫీసర్ ర్యాంక్ని పొందడం పాఠశాల తరపున చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న 18వ వార్డు టిడిపి ఇన్చార్జ్ శానం హరి మాట్లాడుతూ పాఠశాలలో ఎన్సిసి వుండటం విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. తన ద్వారా ఏదైనా అవసరమైతే సహాయం చేయడానికి సిద్ధంగా వున్నానన్నారు. ఎన్సిసి ఆఫీసర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఈ సన్మానం తనకు బాధ్యతను పెంచిందన్నారు. ఎన్సిసి క్యాడెట్స్కు మంచి క్రమశిక్షణతో తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా తయారు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శార్వాణి, అంజాద్ ఆలీ, ఐ.శ్రీనివాసులు, సుమన, సుబ్బయ్య, ఏసురత్నం, ఫణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ మస్తాన్, రమాదేవి, అరుణ, హేమలత, షఫియా, మృదుల, అనూరాధ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## బస్సు ప్రమాదంలోని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి



**కావలి, జులై 3 ప్రభాతవార్త** ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుల ఇళ్ళకు వెళ్లి బుధవారం కావలి మాజీ ఎమ్మెల్యే, పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి పరామర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుల్లారెడ్డినగర్ నుండి ఉదయం విద్యార్థుల్ని ఎక్కించుకొని టోల్ప్లాజా దాటి పాఠశాల లోపలకు వెళ్లేందుకు మలుపు తీసుకొని ఆగి వున్న బస్సును వెనుక నుంచి లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఢీకొట్టాడన్నారు. బస్సు ఒక పక్కకు పడిపోయే క్రమంలో డోర్ వద్ద వున్న క్లీనర్ కిందపడ్డాడన్నారు. అతనిపై బస్సు పడి చనిపోవడం జరిగిందన్నారు. కొంతమంది విద్యార్థులు గాయపడ్డారన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మా స్కూలులో పిల్లలను చేర్చడం జరిగిందన్నారు. విద్యార్థులందరిని తన సొంత పిల్లలుగా చూసుకోవడం జరిగిందన్నారు. తమ పాఠశాల ప్రిన్సిపల్ ఎప్పటికప్పుడు బస్సుల కండీషన్ను చెక్ చేసుకుంటూ డ్రైవర్స్కు డ్రైవింగ్ విషయంలో తగు సూచనలు ఇస్తూ చాలా జాగ్రత్తగా వుంటారని తెలిపారు. అయినా ఈ సంఘటన జరగడం దురదృష్టకరం,బాధాకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్కూలు సిబ్బంది, టోల్ప్లాజా సిబ్బంది, రోడ్డు మీద ప్రయాణిస్తున్న వారు, అధికారులు స్పందించి విద్యార్థుల్ని వైద్యశాలలో చేర్పించి వైద్యం అందించారన్నారు. ఇది చాలా అభినందనీయమన్నారు. విద్యార్థులందరూ సురక్షితంగా వున్నార న్నారు. ఒక విద్యార్థికి మాత్రం చేయి బాగా దెబ్బతగలడంతో నెల్లూరు అపోలో నుంచి చెన్నై అపోలోకు తరలించడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నామన్నారు. ఆ విద్యార్థికి ఖర్చయ్యే వైద్యం ఖర్చులంతా స్కూలు మేనేజ్మెంట్ భరిస్తుందన్నారు. బస్సు క్లీనర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటామన్నారు. ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు స్థాపించి 14 సంవత్సరాలైందన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి సంఘటనలు జరగలేదన్నారు.ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. స్కూలు యాజమాన్యం సరిగా పట్టించుకోలేదని నిందలు వేయడం మంచిది కాదన్నారు. ఈ ప్రమాదాలు జరగకుండా వుండేందుకు బెల్ మౌత్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను కోరానన్నారు.

## ఉత్తర్వులను అందజేస్తున్న డిఎంఅండ్హెచ్ఓ



నెల్లూరు, జూలై 3, ప్రభాతవార్త జిల్లా వ్యాధి నిరోధిక టీకాల అధికారిణిగా బాధ్యతలను చేపట్టిన డాక్టర్ ఏ. ఉమామహేశ్వరి బుధవారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఉమామహేశ్వరికి ఉత్తర్వులను అందజేశారు. ఉత్తర్వులు అందుకున్న ఆమె బాధ్యతలు చేపట్టారు.

## కావలి ఆర్కె డాబా సీజ్ చేసిన ఫుడ్ అధికారులు






**కావలి, జులై 3 ప్రభాతవార్త** కావలి పట్టణం ట్రంకురోడ్డులో సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదురుగా వున్న ఆర్కె డాబాను బుధవారం ఫుడ్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కావలి పట్టణంలో ఎంతోపేరున్న ఈ డాబాను తనిఖీ చేయడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. ఆర్కె డాబా అపరిశుభ్రతగా వుందన్నారు. చికెన్లో కలర్లు వేశారన్నారు. రకరకాల మాంసాలు వున్నాయన్నారు. అన్ని కల్తీలు వున్నాయన్నారు. దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అందువల్ల ఈ ఆర్కె డాబాను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నెల్లూరు ఫుడ్ ఇన్స్పెక్టర్ నీరజ, కావలి శానిటరీ అధికారి నాగేశ్వరరావు, ఫుడ్ శాఖ సిబ్బంది, శానిటరీ శాఖ సిబ్బంది పాల్గొని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆర్కె డాబా సీజ్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో తీవ్ర చర్చనీయాంశమైంది.శుచి, శుభ్రత, నాణ్యత లోపించడంతో, ప్రజలకు అనారోగ్యాలు చోటుచేసుకుంటాయని ఈ దాబాను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు గమనించాలన్నారు.

## అక్రమంగా చేపలు పడుతున్నారంటు ఫిర్యాదుపై విచారణ



**కలువాయి జులై 3ప్రభాతవార్త** కలువాయి చెరువులో అక్రమంగా చేపలు పడుతున్నారంటు వచ్చిన ఫిర్యాదుపై బుధవారం కావలి,మత్స్యశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు విచారణ చేపట్టారు. స్థానిక అంకమ్మ మానువద్ద పలువురు మత్యకార సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా మత్యకార సొసైటీ సంఘం సభ్యులు అయిన మాజీ ప్రెసిడెంట్ వజ్రాల శ్రీనివాసులుతోపాటు పలువురు సభ్యులు మత్యశాఖ ఏడి శ్రీనివాసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన విలేఖర్లతో మాట్లాడుతు గతంలో కలువాయి చెరువులో ప్రభుత్వం పైలెట్ చెరువుగా ఏర్పాటు చేసి సొసైటీ సభ్యులను నియమించుకోవడం జరిగిందని అన్నారు.ప్రస్తుత పాలక కవర్గ సభ్యులు కొందరితో కలిసి రాత్రి సమయంలో దొంగతనంగా చేపల వేట కొనసాగిస్తున్నారని ఫిర్యాదులో తెలపడం జరిగిందని అన్నారు. జరుగుతున్న ఈ విషయంపై సొసైటకి చెందిన కొందరు సభ్యులు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకొని వెళ్ళడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం సొసైటిని పరిశీలించి ఆభియాగం మోపుతు ఇచ్చిన పిర్యాదును పరిశీలించి పోలీసు శాఖ వారిచే విచారణ జరిపి ఈ సంఘటనకు పాలుపడినట్లు రుజువైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మత్యశాఖ ఏడి శ్రీనివాసులు తెలిపారు.ముందుగా ఆయన సొసైటీ సభ్యులతో మాట్లాడుతు తరచు సొసైటీ సభ్యులలో వచ్చే భిన్నాభిప్రాయాల గురించి సభ్యులతో ఏడి శ్రీనివాసులు మాట్లాడుతుండగా చెరువులో చేపల పెంపకం ఆర్థికంగా స్తోమత మాకు లేదంటు సభ్యులు పలువురు మాట్లాడుతుండగా సొసైటీ లీజును సభ్యులైన మీకు ప్రభుత్వం జీవనాదారం కొరకు అందిస్తుండగా మీరు ఏలా పక్క వ్యక్తులకు అమ్ముకుంటారంటు మత్యకార సొసైటీ సభ్యులపై ఆశాఖ ఏడి శ్రీనివాసులు అసహనం వ్యక్తం చేశారు.మొత్తానికి చెరువులో మత్యసంపద పరిస్థితి మహాభారతంలో మత్యయంత్రం కలువాయిలో రాజకీయ తంత్రంగా తయారు అయిందని కలువాయి గ్రామ ప్రజలనుండి విమర్శలు రాకపోలేదు.

## ఆలయ ఆధునీకరణకు చర్యలు



**నెల్లూరు, జూలై 3, ప్రభాతవార్త – వైద్యం** నగరంలోని మూలపేటలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ ఆధునీకరణకు చర్యలు చేపడతానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖ కమిషనర్ని ఆదేశించారు. బుధవారం సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్కు మంత్రి పలు సూచనలు చేశారు. వేణుగోపాల స్వామి దేవాలయం నిధులు, ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధంగా చేయాలని సూచించారు. అలాగే నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయాన్ని తాను మంత్రి అయిన తరువాత తాను, మంత్రి నారాయణ కలిసి ఆలయాన్ని సందర్శించామని ఆలయంలో ఎంతో ప్రసిద్ధి చెందిన అద్దాల మండపం పునర్నిర్మాణం చేపట్టేందుకు, మండలంలోని చారిత్రాత్మక చిత్రాల రూపకల్పన మొదలైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరు నగరంలోనే రంగనాథస్వామి ఎంతో విలువైన ఆస్తులు వున్నాయని, పూర్తి స్థాయిలో ఆస్తుల వినియోగం, ఆదాయంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో చాలా ఆలయాలకు విలువైన ఆస్తులు, భూములు వున్నాయని అయిననూ ధూపదీప నైవేధ్యాలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. వీటన్నింటిపై దృష్టిపెట్టనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## సిఎం, డిప్యూటీ సిఎంల చిత్రపటాల బహుకరణ



**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** జిల్లా ఫారెస్టు కార్యాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల చిత్రపటాలను జనసేన పార్టీ నా యకులు బుధవారం బహుకరించారు. సిఎం చంద్రబాబు నాయుడు సూచన ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటా న్ని కూడా ఉంచవల్సిందిగా గుర్తు చేస్తూ ఫారెస్టు ఆఫీసర్ చంద్రశేఖర్ అనుమతితో ఫారెస్ట్ ఆఫీసు నందు చిత్రపటాలని ఉంచారు. ఈ సందర్భంగా తమ రేంజ్లో ఏదైనా అవినీతి జరిగితే దృష్టికి తీసుకురా వాల్సిందిగా అధికారులు జనసేన ప్రతినిధులకు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అభివృద్ధి పదంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్తో పాటు నగర కార్యదర్శి మహేష్ శర్మ, వినయ్, మనోజ్, సూర్య, దుర్గ సురేష్, ప్రశాంత్ గౌడ్ హేమచంద్ర యాదవ్, మౌనిష్, వర, ఇషాక్, బన్నీ, చిన్నరాజా, శీను వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాన్ని మెరుగు పరచడమే ప్రధాన లక్ష్యం



**కోవూరు, జులై 3 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని , ఈ దిశగా ముందుకు సాగుతామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కోవూరు మండలంలో 80 వేల మంది జనాభా ఉన్నారని, ప్రస్తుతం ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉందన్నారు. రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెండవ పీహెచ్సీ ఏర్పాటు చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెడుతుందని, అవి పూర్తిస్థాయిలో సద్వినియోగం అయ్యేలా బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం దేశంలోనే ప్రతిష్టాత్మక నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండెడ్ గుర్తింపు పొందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తన నియోజకవర్గ పరిధిలోని రామతీర్థంలో ఉండడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ప్రమాణాలతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గ్రామానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, సర్పంచ్లు తరచూ ఆస్పత్రిని , విద్యాలయాలను సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఈ సీజన్లో వచ్చే వాధ్యలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం కూడా ఆరోగ్య సిబ్బందిలో ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్లు ప్రసంగించారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కె. సునీల్రెడ్డి, వై. నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నేతలు కొల్లా సుధాకర్రెడ్డిమల్లికార్జున్రెడ్డి,, జి. వెంకయ్య, దువ్వూరు కళ్యాణ్రెడ్డి, కేతంరెడ్డి వినోద్రెడ్డి, కోడూరు కమలాకర్రెడ్డి, అశోక్రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, రమేష్ యాదవ్, మసూద్, సాధిక్, బాల రవి,వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సుధాకర్, జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, హరిరెడ్డి, బీజేపీ నేత రాఘవేంద్రరావు, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## కొట్టుకుపోయిన రూ.10 లక్షలు విలువ చేసే ఐలా వల

**కావలి రూరల్, జులై 3 ప్రభాతవార్త కావలి** రూరల్ మండలం తుమ్మలపెంట సముద్ర తీరంలో 10 లక్షల రూపాయలు విలువ చేసే ఐలా వల పూర్తిగా కొట్టుకుపోయి పనికి రాకుండా పోవడంతో స్థానిక మత్స్యకారులు లబోదిబోమంటున్నారు. బుధవారం ఉదయం సముద్ర తీరానికి మత్స్యకారులు వెళ్లి చూడగా ఐలా వల వుంచిన బోటు కానరాకపోవడంతో సముద్రం తీరం వెంబడి గాలించారు. కొత్తసత్రం వద్ద ఐలా వల వుంచిన బోటు బోల్తా పడి వుంది. బోటును, ఐలా వలను ప్రొక్లెయిన్ సహాయంతో వెలికి తీశారు. ఐలా వల పూర్తిగా ధ్వంసమై వుందని మత్స్యకారులు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ తమిళనాడు, కడలూరు నుంచి వచ్చిన పెద్దబోటు లింగరు తాడును తెంచి వుంటుందని అనుమానంగా వుందని తెలిపారు. 25 మంది కలిసి ఐలా వలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జరిగిన ఇంత పెద్ద నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. కడలూరు నుంచి అనధికారికంగా వచ్చిన తమిళనాడు బోటుపై చర్యలు తీసుకోవాలన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న టిడిపి కార్యకర్తలకు బిజెపి నేత బ్రహ్మనందం సంఘీభావం



**కావలి, జులై 3 ప్రభాతవార్త** అద్దంకి నుండి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న అద్దంకి నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు మార్గమధ్యంలో కావలి పట్టణానికి బుధవారం విచ్చేయడంతో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మనందం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రహ్మనందం మాట్లాడారు. అద్దంకి నియోజకవర్గం నుండి తిరుమలకు పాదయాత్రగా రేణింగరం గ్రామ వాసులు బయలుదేరారని తెలిపారు. వారికి కావలిలో సంఘీభావం తెలపడం జరిగిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు, అద్దంకి నియోజకవర్గంలో గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా వారు ఈ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర విజయవంతం కావాలని భగవంతుని కోరుతున్నామని తెలిపారు.